సాక్షి
పశ్చిమగోదావరి
బుధవారం । 16 । ఆగస్టు । 2023



చెరువులో విషప్రయోగం

పెనుగొండ మండలం నడిపూడిలో ఓ రైతుకు చెందిన చేపల చెరువులో విషప్రయోగం చేయడంతో చేపలు మృత్యు వాత పడ్డాయి. 8లో ▸



పశు పోషణ.. ఆరోగ్య సంరక్షణ

పశు పోషణలో ఆరోగ్య సంరక్షణ ముఖ్యమని, ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహిస్తే పాల దిగుబడి పడిపోయే ప్రమాదం ఉందని పశు వైద్యులు హెచ్చరిస్తున్నారు. 8లో ▸

శంకరమఠంలో విశేష పూజలు



తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని శంకరమఠంలో శ్రీ ఉమా చంద్రమౌళీశ్వరస్వామికి, సర్వమంగళ అమ్మవారికి మంగళవారం విశేష పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

న్యూస్‌రీల్

ఇక శ్రీవారి సేవా టికెట్లన్నీ ఆన్‌లైన్‌లోనే



ద్వారకాతిరుమల: రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా టికెట్లన్నీ సెప్టెంబర్ 1 నుంచి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే విక్రయించనున్నారు. ప్రస్తుతం స్వామివారి నిత్యార్జిత కల్యాణం, ఆర్జిత బ్రహ్మోత్సవం, అష్టోత్తరం, సుప్రభాత సేవా టికెట్లను కొన్నింటిని మాత్రమే ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నారు. మిగిలిన వాటిని ఆలయ ఆవరణలోని టికెట్ కౌంటర్ల ద్వారా భక్తులకు అందజేస్తున్నారు. వచ్చే నెల 1 నుంచి ఈ సేవా టికెట్లన్నింటినీ ఆన్‌లైన్ www.aptemples.ap.gov.in ద్వారా మాత్రమే విక్రయించాలని దేవాదయ శాఖ అధికారులు నిర్ణయించారు. భక్తులు ఈ ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు కోరారు.

అంబేడ్కర్ ఆశయాలు యువతకు ఆదర్శం

పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి



తణుకులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు సజ్జాపురం 27వ వార్డు శివాలయం వీధిలో మంగళవారం జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి కారుమూరి ప్రారంభించి మాట్లాడారు. అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని, ఆ వర్గాలను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నారని స్పష్టం చేశారు. ఒక బీసీ కావడంతోనే తనకు కూడా మంత్రి పదవిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా విగ్రహదాత మంత్రి కారుమూరికి జైభీమ్ యువత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షులు మల్లిరెడ్డి నాగార్జున, రేలంగి రాంబాబు, కారుమంచి యోహాన్, జైభీమ్ యువత నాయకులు కొల్లి బాబు, చదలవాడ సురేష్, ఖండవల్లి పవన్, కొల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సమరయోధుల స్ఫూర్తి ఆదర్శం కావాలి



గౌరవవందనం స్వీకరిస్తున్న నిట్ అధికారులు

తాడేపల్లిగూడెం: స్వాతంత్య్రం సమరయోధుల స్ఫూర్తిని, జాతీయభావాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ నిట్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో వక్తలు పిలుపునిచ్చారు. ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జీఆర్కే శాస్త్రి మాట్లాడుతూ స్వాతంత్య్రం కోసం బ్రిటిష్ పాలకులను ఎదిరించి ప్రాణత్యాగాలను చేసిన మహనీయులను యువత గుర్తుచేసుకొని నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విభిన్న ఆలోచనలు చేస్తూ కొత్త ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టాలన్నారు. రిజిస్ట్రార్ దినేష్ పి.శంకరరెడ్డి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ జీబీ.వీరేష్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్య్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నిట్ పూర్వ విద్యార్థులు సుందర్‌రాజు, విష్ణు డ్రోన్ ద్వారా జాతీయ పతాకం ఎగురవేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా..

- ప్రభుత్వం కృషి చేస్తుందన్న ఇన్‌చార్జ్ మంత్రి దాడిశెట్టి రాజా
- భీమవరంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి రాజా
- ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాల ప్రదర్శన
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు





ప్రత్యేక వాహనంలో గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి రాజా, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ రవి ప్రకాశ్



స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మంత్రి రాజా, వేదికపై కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ రవిప్రకాష్ తదితరులు

సాక్షి, భీమవరం: దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను నిత్యం స్మరించుకోవాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మంగళవారం భీమవరం కలెక్టరేట్ వద్ద 77వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి రాజా మాట్లాడుతూ స్వాతంత్య్ర ఫలాలు అన్ని వర్గాలకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలను రెండు కళ్లుగా.. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో పెద్ద ఎత్తును ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించాలని జగనన్నకు చెబుదాం వంటి వినూత్న కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారని, ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లను ఇంటివద్దనే అందించేలా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలుచేసినట్లు చెప్పారు. గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థల ద్వారా లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే కాకుండా అవినీతిరహిత పాలనకు ఆస్కారం ఏర్పడిందని మంత్రి రాజా స్పష్టం చేశారు. గత నాలుగేళ్లగా రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తూ విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువైందన్నారు.



పోలీసుల గౌరవవందనం

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి రాజా, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ యు.రవిప్రకాష్‌లు ప్రత్యేంగా అలంకరించిన వాహనంలో వెళ్లి పోలీసులు, హోం గార్డులు, ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్య్ర సమర యోధుల కుటుంబాలకు చెందిన దామ అనురాధ, బండారు బాలాజీని శాలువాతో ఘనంగా సత్కరించారు.

వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు

స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రేరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఎంతగానో ఆకట్టు కున్నాయి. పంచాయతీ రాజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి, ప్రణాళిక, గ్రామీణ పంచాయతీరాజ్, గ్రామ, వార్డు సచివాలయం, వ్యవసాయ, ఉద్యాన వన, పరిశ్రమలు, మత్స్య శాఖలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ వంటివి ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ యు.రవి ప్రకాష్, జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్‌రెడ్డి పరిశీలించారు.

బహుమతుల ప్రదానం

సాంస్కృతిక కార్యక్రమాలలో ఐసీడీఎస్ విద్యార్థులకు ప్రధమ బహుమతి, తిరుమల విద్యార్థులు ద్వితీయ బహుమతి, పొట్టిశ్రీరాములు మునిసిపల్ గరల్స్ హైస్కూల్ విద్యార్థులు తృతీయ బహుమతి గెల్చుకోగా శకటాల ప్రదర్శనలో గృహ నిర్మాణ శాఖ మొదటి బహుమతి, పశుసంవర్ధక శాఖ రెండో బహుమతి, మత్స్యశాఖ మూడో బహుమతి, వ్యవసాయ శాఖ నాలుగో బహుమతి, విద్యాశాఖ ఐదో బహుమతి గెలుపొందాయి. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముత్యాలపల్లి స్కూల్ విద్యార్థుల ఫోక్ సాంగ్, విశ్వకవి విద్యార్థుల సంప్రదాయ నృత్యం, కాకతీయ విద్యార్థుల వందేమాతరం మోడ్రన్ హిందీ డ్యాన్స్, ఆదిత్య విద్యార్థుల శ్రీకృష్ణ డ్యాన్స్, పొట్టిశ్రీరాములు మున్సిపల్ గరల్స్ హైస్కూల్ విద్యార్థుల పాడుదాం స్వేచ్ఛా గీతం డ్యాన్స్, తిరుమల విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి.







దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు





విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

కలెక్టర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

భీమవరం(ప్రకాశం చౌక్): పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ పి.ప్రశాంతి ఈ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని గాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జేసీ ఎస్.రామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీ క్యాంపు కార్యాలయం వద్ద..

సాక్షి, భీమవరం: ఎస్పీ క్యాంపు కార్యాలయం వద్ద ఎస్పీ యు.రవిప్రకాష్, జిల్లా పోలీసు కార్యాలయం వద్ద అడిషినల్ ఎస్పీ ఏవీ సుబ్బరాజు జాతీయజెండాను ఆవిష్కరించారు. మునిసిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఎం.శ్యామల, రైతు బజార్ వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ కోటిపల్లి బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు.



జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి



జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఎస్పీ

సమరయోధుల కుటుంబ సభ్యులకు సత్కారం

సాక్షి, భీమవరం: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సమర యోధులు, వారి కుటుంబసభ్యులను సన్మానించారు. అయితే భీమవరంలో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో అధికారుల సమన్వయ లోపంతో కేవలం ఇద్దరు మాత్రమే హాజరుకావడంతో కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వేడుకల్లో పెద్ద సంఖ్యలో సమర యోధుల కుటుంబసభ్యులను సత్కరించారు. భీమవరం, పెనుగొండ, ఆకివీడు, నరసాపురం, తణుకు, ఏలూరు ప్రాంతాలకు చెందిన 14 మంది సమరయోధుల కుటుంబాల్లోని సభ్యులను సత్కరించాలని నిర్ణయించారు. సత్కార కార్యక్రమానికి సమరయోధుల కుటుంబానికి చెందిన డి.అనురాధ, యుద్ధంలో గాయపడిన సైనికుడు బండారు బాలాజీ మాత్రమే హాజరుకావడంతో వారిని మంత్రి దాడిశెట్టి రాజా, కలెక్టర్ సత్కరించారు. మిలిగిన వారిని ఎందుకు తీసుకురాలేకపోయారని కలెక్టర్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి



జిల్లా కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్

ఏలూరు (టూటౌన్): రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ కోరారు. ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాల్లో కక్షిదారులకు సేవలు మెరుగుపరచడానికి ఆన్‌లైన్‌లో కేసులు అప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. తీర్పులు వెను వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని న్యాయమూర్తులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరిస్తున్నామన్నారు. జడ్జిలు జి.రామ్ గోపాల్, పి.మంగా కుమారి, ఎం.సునీల్ కుమార్, కేవీవీ బుల్లి కృష్ణ, పి.విజయ, డీఎల్ఎస్ఏ కార్యదర్శి జి.రాజేశ్వరి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు బీవీ కృష్ణారెడ్డి, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్బినేని విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రగతి శకటాల ప్రదర్శన

సాక్షి, భీమవరం: జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వ్యవసాయం, ఆరోగ్య శాఖ, పోలీసు, అగ్నిమాపక, పంచాయతీరాజ్, మత్స్య, హౌసింగ్, నవరత్నాలు, పశుసంవర్ధక శాఖలు ఏర్పాటుచేసిన శకటాల్ని మంత్రి రాజా, కలెక్టర్ ప్రశాంతిలు తిలకించి ప్రశంసించారు.





వివిధ శాఖలు ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన



వైద్య, ఆరోగ్య శాఖ శకటం



విద్యా శాఖ ఏర్పాటు చేసిన శకటం

క్లుప్తంగా

పంద్రాగస్టు ఢిల్లీ వేడుకల్లో పెనుగొండ రైతులు



ఢిల్లీ ఎర్రకోట వద్ద పంద్రాగష్టు వేడుకల్లో పాల్గొన్న ఏపీ రైతులు

పెనుగొండ: ఢిల్లీలో పంద్రాగస్టు వేడుకలకు ప్రత్యేక ఆహ్వాన అతిథులుగా పెనుగొండ రైతులు హాజరయ్యారు. మంగళవారం ఎర్ర కోట వద్ద జరిగిన పతాకావిష్కరణ సందర్భంగా రైతులు ఆసు వెంకటేశ్వరరావు, చింతపర్తి రాజేష్, సుర్ల సత్యనారాయణలను మినిస్ట్రీ ఆఫ్ స్టేట్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ మంత్రి శోభాఖరేండ్లాజీ రైతులను ముఖాముఖి కలసి ప్రత్యేక విందును ఇచ్చారు.

ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ తాత్కాలిక కేంద్రం ప్రారంభం

ఏలూరు (టూటౌన్): ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ తాత్కాలిక కేంద్ర, ఏలూరు జిల్లా కార్యాలయాన్ని స్థానిక ఫైర్‌స్టేషన్ సెంటర్‌లోని హోటల్ గ్రాండ్ ఆర్యలో ఉన్న ఫ్రంట్ క్యాబిన్‌లో మంగళవారం ప్రారంభించారు. ఫెడరేషన్ ఫౌండర్ అండ్ జనరల్ సెక్రెటరీ పి.జీవన్ కుమార్ మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న పరిస్థితులను ఉద్దేశించి రచించి, స్వరపర్చిన పాటను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిషప్ పి.జయరావు, బిషప్ ఎస్‌జేఎస్‌డీ రాజు, ఐసీఎం దయాసీస్ ఏలూరు బిషప్ కె.శాంతి సాగర్, ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఇ.రత్న ప్రసాద్, కార్యదర్శి జోసెఫ్ చిక్కాల, విజయానంద్, కరుణ బాబు, జి.జాన్ పీటర్ పాల్గొన్నారు.

ప్రతిభకు పట్టం

- ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు అవార్డులు
- స్వాతంత్ర్య వేడుకల్లో కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా అందజేత

భీమవరం(ప్రకాశం చౌక్): పశ్చిమగోదావరి జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం భీమవరం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారి సేవలను అభినందిస్తూ ప్రశంసాపత్రాలు, అవార్డులను అందించారు. కలెక్టర్ నుంచి అవార్డులు, ప్రశంసా పత్రాలను పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.



దాసి రాజు (భీమవరం ఆర్డీఓ), కె.జాషువా (డీఎస్ఎల్ఓ), జెడ్.వెంకటేశ్వరరావు (జేడీఏ), ఆర్.వెంకటరమణ (డీఈఓ), డాక్టర్ డి.మహేశ్వరరావు (డీఎంఅండ్‌హెచ్ఓ), టి.శివరామప్రసాద్ (సీఎస్ డీఎం), ఎస్‌టీవీ రాజేశ్వరరావు (డ్వామా పీడీ), వీవీఎస్ వేణుగోపాల్ (డీఆర్‌డీఏ పీడీ), జీవీకే మల్లికార్జునరావు (డీపీఓ), కేఎస్ఎస్ఎస్ శ్రీనివాస్ (పీఆర్ ఈఈ), పి.శ్రీనివాసరావు (జిల్లా ఫైర్ ఆఫీసర్),



టి.నాగేశ్వరరావు (డీపీఆర్ఓ), ఎ.నాగేంద్రప్రసాద్ (ఎల్‌డీఎం), ఎ.కృష్ణారెడ్డి (ఎస్‌డీడీఓ), పీర్ అహ్మద్‌ఖాన్ (విద్యుత్ శాఖ ఈఈ), బి.వెంకటరమణ (హౌసింగ్ ఈఈ), బి.శ్రీనాథ్ (భీమవరం డీఎస్పీ) సీహెచ్ దాలయ్య (ట్రాఫిక్ ఏఎస్సై, భీమవరం), టి.సుధాకర్ (తణుకు మున్సిపల్ కమిషనర్), కేసీ అప్పారావు (డీఎల్‌డీఓ), ఎం.రవి (ఏఎంవీఐ, భీమవరం), లక్ష్మి (ఏఎంవీఐ, భీమవరం)



కలెక్టర్ పి.ప్రశాంతి నుంచి అవార్డు అందుకుంటున్న డీఆర్వో కె.కృష్ణవేణి



వెంకటేశ్వరరావు (భీమవరం టౌన్ ఎస్సై), పళ్ల ఏసుబాబు (సోషల్ వర్కర్, భీమవరం), మేళం దుర్గా ప్రసాద్ (వయోవృద్ధుల, తల్లిదండ్రుల సంక్షేమ ట్రిబ్యునల్ సభ్యుడు, భీమవరం), బొబ్బిలి బంగారయ్య (వినియోగదారుల సంఘం రాష్ట్ర కో-చైర్మన్), పీటీ గోవిందరావు (ఆలయ ఈఓ, అత్తిలి), జి.సీతారామరాజు (ఆలయ ఈఓ, భీమవరం), ఈఓ నారాయణరావు (ఆలయ ఈఓ, పాలకొల్లు), లింగరాజు (ట్రాఫిక్ ఏఎస్సై భీమవరం), రవికుమార్ (తహసీల్దార్, భీమవరం), దుర్గా కిషోర్ (తహసీల్దార్, తాడేపల్లిగూడెం), ఎస్.గౌరు (ఏసీపీ, భీమవరం మునిసిపాలిటీ), అడబాల శ్రీనివాస్ (ఏఎస్సై, ఉండి), బోడపాటి అంజిబాబు (ఫైర్‌మెన్, భీమవరం)



జీవీ శ్రీనివాస్ (ఫైర్‌మెన్, భీమవరం), జీవీ రామారావు (ఫైర్ ఆఫీసర్, తాడేపల్లిగూడెం), జి.శ్రీదేవి (వీఏఏ, పాలకోడేరు), హేమంత్ కుమార్ (ఫైర్‌మెన్, తణుకు), లావణ్య (వీఏఏ, ఆకివీడు), శ్రీనివాస్ (కానిస్టేబుల్, ఇరగవరం), సురేష్ (ఫైర్‌మెన్, పాలకొల్లు), గౌరీ (విలేజ్ సర్వేయర్) , కనకదుర్గ (డిప్యూటీ సర్వేయర్, భీమవరం) , డి.అనితకుమారి (తహసీల్దార్, మొగల్తూరు), రత్నవల్లి (మండల సర్వేయర్), కె.ఆంజనేయులు (విలేజ్ సర్వేయర్, వేంద్ర), వెంకటరావు (ఆర్ఐ), ఎం.నాగేశ్వరరావు, ఏఆర్ ఎస్సై, ఎస్పీ ఆఫీస్



గోపీకృష్ణ (ఎస్సై, ఎస్పీ ఆఫీస్), డాక్టర్ అరుణకుమారి (ఎంఓ), డాక్టర్ స్వరూప్ (ఎంఓ), అనిలకుమారి (ఏడీఏ, నరసాపురం), వైవీఎస్ ప్రసాద్ (ఏఓ, గణపవరం), పార్థసారథి (ఏఓ, పెంటపాడు), ఉన్నమట్ల కరుణాకరరావు (వినియోగదారుల పరిరక్షణ సమితి), రవీంద్ర (ఎంఈఓ, ఆకివీడు), జీవీవీ నాగేశ్వరరావు (సీఏ), లక్ష్మీ సరస్వతి (సీడీపీఓ), వి.మణి (ఏఈ), జి.సూర్య వెంకట సోమేశ్వరరావు (ఇంజనీర్, కలెక్టరేట్), కోడే శివకుమార్ (ఇంజనీర్, కలెక్టరేట్), సీహెచ్ రామచంద్రరావు, (ఎస్సై, డీసీఆర్‌బీ, భీమవరం)



దేవిడ్ (సీసీ టు కలెక్టర్), బాలం ఏసుకుమార్ (కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ డ్రైవర్), పి.లక్ష్మి (తహసీల్దార్, గణపవరం), ఎం.సన్యాసిరావు (డిప్యూటీ తహసీల్దార్, గణపవరం), ఎంవీ ఎస్ నాయుడు (డిప్యూటీ తహసీల్దార్, ఉండి), రూజ్‌వెల్ట్ (ఆర్ఐ, వీరవాసరం), సీహెచ్ శ్రీనివాస్ (సీనియర్ అసిస్టెంట్, ఆర్డీఓ ఆఫీస్, భీమవరం), ఎస్.వెంకట సుబ్రహ్మణ్యం (తహసీల్దార్, ఆచంట), ఎం.సునీల్ కుమార్ (తహసీల్దార్, యలమంచిలి), సయ్యిద్ మౌలానా ఫజల్ (తహసీల్దార్, నర్సాపురం), కె.నాగదేవి (డీప్యూటీ తహసీల్దార్, నర్సాపురం), డి.సుబ్రహ్మణ్యం (కానిస్టేబుల్, డీఎస్పీ ఆఫీస్, భీమవరం), జి.భాగ్యరాజు (కానిస్టేబుల్, ఉండి), డి.కుమారి, (డీహెచ్, డీఎంఅండ్‌హెచ్ఓ ఆఫీస్, భీమవరం)

చేపల చెరువులో విషప్రయోగం



చెరువులో విషప్రయోగంతో చనిపోయిన చేపలు

పెనుగొండ: నడిపూడిలో ఓ రైతుకు చెందిన చేపల చెరువులో గుర్తు తెలియని వ్యక్తులు విషప్రయోగం చేయడంతో చేపలు మృత్యువాత పడ్డాయి. వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో పూరెళ్ల వెంకటేశ్వరరావుకు చెందిన నాలుగున్నర ఎకరాల చేపల చెరువు ఉంది. మంగళవారం ఉదయం ఆయన చెరువు వద్దకు వెళ్లగా, చేపలన్నీ చనిపోయి చెరువులో తేలిపోయి ఉన్నాయి. వెంటనే పెనుగొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు చెరువు వద్దకు వచ్చి పరిశీలించారు. చెరువు నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. మృతి చెందిన చేపలు దుర్వాసనలు వెదజల్లుతుండడంతో వాటిని గొయ్యి తవ్వి పూడ్చి పెట్టారు. సుమారు రూ.10 లక్షల వరకు నష్టం వచ్చిందని బాధిత రైతు వాపోయాడు.

మద్దిలో భక్తుల రద్దీ



దర్శనం కోసం క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారిని మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి వారిని తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. 108 ప్రదక్షిణలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ పి. భవానీ ప్రసాద్ స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ కమిషనర్ భవానీ ప్రసాద్ శేషవస్త్రాన్ని కప్పి సత్కరించారు. చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ గణపతి భజన సమాజం సభ్యులు 108 సార్లు హనుమాన్ ఛాలీసా పారాయణం పఠించారు. వివిధ రూపాల్లో మంగళవారం స్వామి వారికి ఆదాయం రూ.1,52,231 వచ్చినట్లు ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. అలాగే 1,000 మంది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారని వివరించారు.

వశిష్ట కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభించిన కలెక్టర్



వశిష్ట కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): కలెక్టరేట్ మొదటి అంతస్తులో నూతనంగా ఆధునికీకరించిన సమావేశ మందిరాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆమె జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, డీఆర్ఓ కె.కృష్ణవేణి, ఆర్డీవో దాసిరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి సమావేశ మందిరాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టరు కొద్దిసేపు ముచ్చటించారు. సమావేశ మందిరంలో రౌండ్ టేబుల్, సీటింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ గృహనిర్మాణ శాఖ అధికారి బి.పిచ్చయ్యను అభినందించారు. ఇంకా కాన్ఫరెన్స్ టేబుల్‌కి అమర్చాల్సిన ఉన్న మైక్ సిస్టంలో నాణ్యమైన పరికరాలతో ఏర్పాటు చేయాలని హౌసింగ్ అధికారికి సూచించారు. నూతనంగా ప్రారంభించిన కాన్ఫరెన్స్ హాల్ కు ×వశిష్ట×గా నామకరణం చేశారు. డీపీఆర్వో టి.నాగేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు



మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎస్ఈబీ అధికారులు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ ఎస్ఈబీ పరిధిలో మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వర్మ తన సిబ్బందితో తుందుర్రు, బైపాస్ రోడ్డులో మద్యం అక్రమ విక్రయదారులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో తుందుర్రులో దొంగ శ్రీరాములును అదుపులోకి తీసుకుని అతని నుంచి ఐదు మద్యం బాటిళ్లు, బైపాస్ రోడ్డులో లంకా మురళీకృష్ణ నుంచి ఏడు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. దాడుల్లో ఎస్సైలు జి.సునీల్‌కుమార్, బి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది శ్రీనివాసరావు, డేవిడ్ రాజు, గణేష్, ఎం.రామస్వామి, అడబాల సతీష్, పాల్గొన్నారు.

పశు పోషణ.. ఆరోగ్య సంరక్షణ





చింతలపూడి: పశు పోషణలో వాటి ఆరోగ్య సంరక్షణ చాలా ముఖ్యం. పశువుల ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహిస్తే పశువుల ఉత్పత్తి తగ్గిపోయి పాల దిగుబడి పడిపోయే ప్రమాదం ఉంది. ఆవులు సంవత్సరానికి ఒక దూడను, గేదెలు 15 నెలలకు ఒక దూడను అందించగలిగితే పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుంది. అలా ఉండాలంటే పశువులకు కావలసిన ఖనిజాలను మేత ద్వారా అందించాలి. పశువుల పెంపకంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.లింగయ్య తెలిపారు. శాస్త్రీయ, యాజమాన్య పద్ధతిలో పశుపోషణ చేపడితే అధిక పాల దిగుబడిని సాధించవచ్చని సూచించారు.

రైతులు పశువుల పాకలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. పుష్టికరమైన పశువుల మేత, పరిశుభ్రమైన నీటిని ఎల్లప్పుడూ అందించాలి. దూడ పుట్టిన దగ్గర నుంచి జాగ్రత్తలు పాటించి క్రమం తప్పకుండ టీకాలు వేయించాలి.

గోమార్లు, పిడుదులు, దోమలను నివారించాలి. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం పాలు పితికే సమయంలో పశువుల ప్రవర్తన గమనించాలి. అవి అనారోగ్యంగా కనిపిస్తే వెంటనే దగ్గరలోని పశువుల ఆసుపత్రికి తీసుకువెళ్ళి తగిన చికిత్స అందించాలి. ముఖ్యంగా పశువులకు అంటువ్యాధి సోకిన తరువాత చికిత్స చేయించడం వల్ల అంతగా ప్రయోజనం ఉండదు. ఒకవేళ అవి కోలుకున్నా ఉత్పాదక శక్తి తగ్గిపోతుంది. రోగాలు వచ్చాక బాధపడటం కన్నా ముందుగానే సరైన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తే పశువులకు ఎంతో మేలు. ముఖ్యంగా దూడ పుట్టిన దగ్గర నుంచి వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తే పెరుగుదల బాగుంటుంది. దూడ పెరిగి పెద్దయ్యాక చూడి కట్టి ఈనిన తరువాత పాల దిగుబడి కూడ బాగుంటుంది.

అంటురోగాలు రాకుండ టీకాలు

గాలికుంటు వ్యాధి

పశువులకు దూడ పుట్టిన రెండు నెలలకు మొదటిసారి వేయించాలి. ఆ తరువాత సంవత్సరానికి రెండు సార్లు టీకాలు క్రమం తప్పకుండ వేయాలి. ఈ టీకాలను మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్‌లో వేయిస్తే మంచిది.

పెద్ద రోగం

ఈ వ్యాధి రాకుండ దూడకు 6 నెలల వయసులో మొదటిసారి టీకా వేయాలి. తరువాత జనవరి, ఫిబ్రవరిలో సంవత్సరానికి ఒకసారి టీకా వేయించాలి.

గొంతువాపు

5వ నెలలో టీకా వేయించాలి. మే, జూన్‌లో ప్రతి సంవత్సరానికి ఒక సారి టీకా వేయిస్తే మంచిది.

జబ్బవాపు

7వ నెలలో దూడకు మొదటిసారి వేయాలి. అలాగే మే, జూన్ నెలల్లో సంవత్సరానికి ఒక సారి టీకా వేయించాలి.

దొమ్మ రోగము

దూడకు 6వ నెలలో మొదటి టీకా వేయాలి. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సంవత్సరానికి ఒకసారి టీకా వేయాలి.

ఈసుడు రోగము

దూడకు 4 నుంచి 6 నెలల వ్యవధిలో టీకాలు వేయించాలి. ఆ తరువాత ఈ వ్యాధి రాకుండ జీవితంలో ఒకసారి ఎప్పుడైనా టీకా వేయించవచ్చు.

థైలేరియాసిస్

దూడ పుట్టిన 4 నెలల తరువాత ఒకసారి , అలాగే సంవత్సరానికి ఒకసారి ఎప్పుడైనా టీకా వేయించుకోవాలి.



డాక్టర్ కె.లింగయ్య, అసిస్టెంట్ డైరెక్టర్

క్లుప్తంగా

అలరించిన నెలవారీ సాహితీ, సాంస్కృతిక సమాహారం



బీవీఆర్‌లో కళా కేంద్రంలో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): బీవీఆర్ కళాకేంద్రం లో మంగళవారం సాయంత్రం 6 గంటలకు కళాకారులచే నెలవారీ సంగీత, నృత్య, సాహితీ, సాంస్కృతిక సమాహారం కళాకేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల వెంకట రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ పాఠశాలల చిన్నారులచే దేశభక్తి బృంద నృత్య పోటీలు, కళాకారులచే ట్రాక్ సింగింగ్, అనంతరం సభ కార్యక్రమం జరిగింది. మర్ల విశ్వనాథశర్మకు గౌరవ పురస్కారం, సప్పా భారతి భగవతార్‌కు హరికథా రత్న పురస్కారం, కళాహస్తి నాగరాజుకు ఆర్థిక సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బీవీఆర్ కళాకేంద్రం సభ్యులు, సాహితీ ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.

'గూడెం'లో 10.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం పట్టణ, పరిసర గ్రామాల్లో గడచిన 24 గంటల్లో 10.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ వై.దుర్గాకిషోర్ మంగళవారం తెలిపారు. పెంటపాడులో ఎటువంటి వర్షపాతం నమోదు కాలేదన్నారు.

చిన్నారులను అభినందించిన కమిషనర్



స్కేటింగ్ చిన్నారులను అభినందిస్తున్న మున్సిపల్ కమిషనర్ శామ్యూల్

తాడేపల్లిగూడెం అర్బన్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద చిన్నారులు స్కేటింగ్‌తో నృత్యాలు చేశారు. వీరిని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంఈ మురళీకృష్ణ స్కేటింగ్ చిన్నారులు ప్రియవర్షిణి, వేద, ధీరజ్, స్వేచ్ఛ, అబ్దుల్, 20 మంది స్కేటింగ్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం క్షత్రియ యూత్ వింగ్, అల్లూరి సీతారామ రాజు సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను పట్టణంలోని ఏఎస్ఆర్ భవనంలో నిర్వహించారు యూత్ వింగ్ అధ్యక్షుడు వేగేశ్న అప్పల నర్సింహరాజు (నాని) మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో 77 మంది యువకులు రక్తదానం చేశారని తెలిపారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు భీమవరం క్షత్రియ యూత్ వింగ్ సభ్యులను అభినందించారు.

దాతలు ముందుకొస్తే అభివృద్ధి వేగవంతం



పెన్నాడ హైస్కూల్లో కళావేదికను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: దాతలు ముందుకొస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. పెన్నాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు రూ.5లక్షలు వ్యయంతో నిర్మించిన గౌతమ బుద్ధరాజు కళావేదికను మంగళవారం ఆయన ప్రారంభించారు. మంతెన గౌతమ బుద్ధరాజు జ్ఞాపకార్థం కుమారులు మాజీ సర్పంచ్ మంతెన సుబ్రహ్మణ్యంరాజు, నారాయణరాజు, శ్రీనివాసరాజులు నిర్మించిన ఈ కళావేదిక విద్యా ర్థులు, ఉపాధ్యాయులకు ఎంతో ప్రయోజనకరం అని అన్నారు. తొలు త స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను పీవీఎల్ ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, గొట్టు ముక్కల గోపాలకృష్ణంరాజు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీతులసి, ఎంపీటీసీ సభ్యుడు ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి, వైసీపీ నాయకులు ఇంటి బాబులు,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు

తణుకు, గూడెం మండలాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



తణుకు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ తదితరులు



తాడేపల్లిగూడెం(టీఓసీ): కోర్టు ఆవరణలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్ బాబు



పురపాలక సంఘంలో కమిషనర్ డాక్టర్ శామ్యూల్ జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం



ఇరగవరం: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న దృశ్యం



అత్తిలి: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న మండలపార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ



తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: భారతదేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్రోద్యమ పోరాటాల్లో ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరులను నిత్యం మననం చేసుకోవాలని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని భారతీయులంతా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ముందుగా కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన గాంధీజీ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, సుద్దుల పాండు, డీజే అమూల్యారావు, ఆదిత్య స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో...

తణుకు మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ కేటీ సుధాకర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, మునిసిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. కమిషనర్ సుధాకర్ జెండా ఆవిష్కరించారు.

ఏఎంసీ కార్యాలయంలో...

తణుకు ఏఎంసీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, డైరెక్టర్లు జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పట్టణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. పురపాలక సంఘం కార్యాలయం వద్ద మునిసిపల్ కమిషనర్ డాక్టర్ సామ్యూల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రి భాస్కర రావు, కొలుకులూరి ధర్మరాజు, ముప్పిడి సంపత్‌కుమార్, గుండుబోగుల నాగు, బొద్దాని శ్రీను, మద్దుల ప్రసాద్, మునిసిపల్ ఇంజనీర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోర్టుల సముదాయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ

పట్టణంలోని కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్ శ్రీ, రెండోవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఇ.అన్నామణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి అప్పిరెడ్డి, జనరల్ సెక్రటరీ దాసం సునీల్ కుమార్, కోశాధికారి కొత్తపల్లి ప్రసాద్, సెక్రటరీలు పీఎస్‌వీ భద్రుడు, నండూరి స్వామి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఇరగవరం: మండలంలోని 21 గ్రామాల్లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సచివాలయాలు, పంచాయితీల వద్ద సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామా స్థాయి అధికారులు జెండా ఎగుర వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇరగవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద జెడ్పీటీసీ పంపన అంజిబాబు, ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చేబ్రోలు స్వరాజ్యం, కంకిపాటి శ్రీనివాస్, గుడిమెట్ల ఆది లక్ష్మీ, ఎంపీటీసీలు మంగెన రామానాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, ఎస్ కె మాబు, ఎంపీడీవో ఎ శ్రీనివాస్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దేశ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి

అత్తిలి: ప్రతి ఒక్కరూ దేశనాయకులను ఆదర్శంగా తీసుకుని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ చెప్పారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం అత్తిలి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేసారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, సర్పంచ్ గంటావిజేత నాగరాజు, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ అబీబుద్దీన్, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తణుకు టౌన్: పట్టణంలో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తణుకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎంపీపీ రుద్ర ధనరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముద్దాపురం గ్రామంలో జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, గ్రామ సర్పంచ్ మజ్జి పద్మలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తణుకు పైడిపర్రు ఆర్టీసీ బస్టాండ్ వద్ద భారత మాత ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, సచివాలయాల ఇన్‌చార్జి ఇందుగపల్లి బలరామ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ములగాల శ్రీనులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తణుకు వీరభద్రపురం, వేల్పూరు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో యర్లగడ్డ పీటర్, వేల్పూర్పు గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నున్న దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, వైస్ ఎంపీపీ ఐశెట్టి శేషుకుమారి, ఎంపీటీసీలు రెడ్డి హైమా, చుంద్రు శ్యామల, తాడిపర్తి సుజా, పాల వెంకట దుర్గ, విజయ దుర్గ, కత్తుల జస్పాల్, తదితరులు పాల్గొన్నారు. తణుకు ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో జరిగిన వేడుకల్లో కోస్టల్ ఆగ్రోస్ ఎండీ చిలుకూరి రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, కళాశాల చైర్మన్ కేవీ సుబ్బారావు, కోశాదికారి నందిగం సుధాకర్ పాల్గొన్నారు.

పట్టణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని బీవీఆర్ కళాకేంద్రంలో వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కవులు, కళాకారులు, చిన్నారులు హాజరయ్యారు. స్థానిక సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.జ్యోతి, ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాలీశ్వరయ్య, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని తాలూకా రైల్వే గూడ్స్ షెడ్ వర్కర్ యూనియన్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, సత్తి కోదండరామిరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా గూడెం బ్రాంచ్ వద్ద చీఫ్ మేనేజర్ ప్రతాప్ కుమార్, బ్యాంక్ ఆఫ్ ఇండియా అవార్డు స్టాఫ్ జనరల్ సెక్రటరీ తోట సూర్యనారాయణ, యూఎఫ్‌బీయూ కన్వీనర్ ఎస్.ఎస్.ప్రసాద్‌లు పాల్గొని జెండా వందనం గావించారు. శాఖ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రాంథాలయాధికారి వానపల్లి శ్రీనివాసరావుచే జెండా వందనం జరిగింది. ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.చలం ఆధ్వర్యంలో వాకర్స్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ జరిగింది. కోశాధికారి పీవీ పరమాత్మ తదితరులు పాల్గొన్నారు. మహిళా వాకర్స్ అధ్యక్షురాలు వనచర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ చేశారు. కోపల్లె శ్రీనివాస్, మహిళా వాకర్స్ పాల్గొన్నారు. స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్లోని ఉల్లిపాయల మార్కెట్, చింతపండు మార్కెట్, అపరాల మార్కెట్, పండ్లు మార్కెట్ తదితర మార్కెట్ యూనియన్ కార్యాలయం వద్ద సీఐటీయూ నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, బి.నాగేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్యాలయంలో అధ్యక్షులు ఈతకోట తాతాజీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఛాంబర్ సభ్యులు పాల్గొన్నారు. స్థానిక ఏరియా తాపీ, వడ్రంగి,సెంటరింగ్, రాడ్ బెడింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ జెండాను ఆవిష్కరణలో మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు పాలూరి లక్ష్మణరావు, కార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లి గూడెం ఆధ్వర్యంలో క్లబ్ హాల్‌లో, జెడ్పీ ఉన్నత పాఠశాలలో అధ్యక్షుడు వంగపండు రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో జాతీయ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మాంటిస్సోరి పాఠశాలలో డైరెక్ట్ ఎంఎల్ఎస్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

మహనీయుల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలి

తాడేపల్లిగూడెం రూరల్: దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయుల చేసిన పోరాటస్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం తహసీల్దార్ కార్యాలయం వద్ద 77వ పంద్రాగస్టు వేడుకలను నిర్వహించారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఆంజనేయులు మాట్లాడుతూ దేశ నాయకుల జీవితాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తహసీల్దార్ వై.దుర్గాకిషోర్ మాట్లాడుతూ అందరూ జరుపుకోదగిన పండుగ స్వాతంత్ర్య దినోత్సవమని పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పానుకుమాటి శేషులత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా నేటికీ కులాల మధ్య అంతరాలు పోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, ఎంఈవోలు వి.హనుమ, పీఎంకే.జ్యోతి, ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ పి.అనూరాధ, వీఆర్వోలు, వీఆర్యేలు, సీఆర్‌పీలు, అధికారులు, పాల్గొన్నారు.

ఉద్యానవర్సిటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

తాడేపల్లిగూడెం: ఆయుధాలు, రక్తపాతాలకు బదులుగా అహింసా, సహాయ నిరాకరణలతో స్వాతంత్ర్యం సాధించుకున్న దేశం ప్రపంచంలో భారతదేశం ఒక్కటేనని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ తోలేటి జానకీరామ్ అన్నారు. మంగళవారం వెంకట్రామన్నగూడెంలోని వర్సిటీలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో అంతరిక్ష పరిశోధనల్లో ప్రపంచ అగ్రదేశాల సరసన భారత్ నిలబడిందన్నారు. అధికారులు, ఉద్యోగులు తమ కిచ్చిన బాధ్యతలను సక్రమంగా సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, అధికారులు డి.వెంకటస్వామి, నారం నాయుడు, శశికళ, సలోమి సునీత పాల్గొన్నారు.

పెంటపాడులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెంటపాడు: మండలంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పెంటపాడు మండల కార్యాలయం వద్ద ఎంపీపీ దాసరి హైమావతి జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శేషగిరిరావు, పశుసంర్థక డివిజన్ కార్యాలయం వద్ద డీడీ సత్యనారాయణ, పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు జెండాలు ఎగరవేశారు. పెంటపాడు పోస్టు బేసిక్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నల్లిమిల్లి విజయానందరెడ్డి, గాంధీ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొని, పాఠశాల ప్రతిభ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.పెంటపాడు శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ మహ్మద్ ఆలీ జెండా ఎగురవేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కట్టుబోయిన కృష్ణప్రసాద్, కైగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.టీబీఆర్ సైనిక్ స్కూల్‌లో విద్యార్థులు దేశభక్తి పూరిత నాటకాలతో అలరించారు. ప్రత్తిపాడు సెయింట్ మేరీస్ స్కూల్ జరిగిన కార్యక్రమంలో యువనేత కొట్టు విశాల్ పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం రూరల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ ఆంజనేయులు



తాడేపల్లిగూడెం: ఉద్యానవర్సిటీలో గౌరవ వందనం స్వీకరిస్తున్నఉపకులపతి డాక్టర్ తోలేటి జానకిరామ్



తాడేపల్లిగూడెం రూరల్: మండల పరిషత్ కార్యాలయం వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న ఎంపీపీ శేషులత

బాల్యం నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలి



పట్టణంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న కొట్టు విశాల్

తాడేపల్లిగూడెం అర్బన్ : ప్రతీ ఒక్కరూ బాల్యం నుంచి దేశభక్తిని అలవర్చుకోవాలని వైఎస్సార్ సీపీ యువనాయకులు కొట్టు విశాల్ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంగళవారం 200 అడుగుల పొడవు జాతీయ జెండాతో పట్టణంలో తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టు విశాల్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పోరాట యోధుల చరిత్రలను తెలుసుకోవాలన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందిస్తున్నారన్నారు. అనంతరం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండుబోగుల నాగు, కొప్పిశెట్టి రమణయ్య, కర్రిభాస్కరరావు, ముప్పిడి సంపత్‌కుమార్, బొడ్డు సాయిబాబా, ఉంగరాల శ్రీనివాస్, బోణం విజయనిర్మల, మేడపాటి చెల్లారెడ్డి, పత్సమట్ల సావిత్రి, రాజా త్రినాధ్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి



విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. భీమవరం మండలం తుందుర్రులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్న విద్యార్థులకు సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరస్వామి నాయుడు (పెద్దబ్బులు), స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరేటి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం మొదటి స్థానం దక్కించుకున్న యాతం భాగ్య నాగరత్న అమూల్యకు రూ.10 వేలు, రెండో స్థానం దక్కించుకున్న కోయ తేజశ్రీకి రూ.6 వేలు, మూడో స్థానం దక్కించుకున్న చందు హర్ష నవ్యశ్రీ కి రూ.4 వేలు నగదు బహుమతులు అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఆరేటి వెంకట సత్యనారాయణ (బాబులు) తన అత్తమామలు గంధం శ్రీరామమూర్తి, ఝాన్సీ సీతారత్నం పేరిట మరో రూ.10 వేల నగదును ఎమ్మెల్యే శ్రీనివాస్ చేతుల మీదుగా బహూకరించారు. జడ్డు తాతాలు, ఆరేటి కాశి, ఆరేటి రాజు, రామకృష్ణ, కోయ నగేష్, దొరబాబు, వెంకట ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

తేతలిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

తణుకు టౌన్: మండలం తేతలి గ్రామ పంచాయతీలో జరిగే 8వ వార్డు ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు. తేతలి గ్రామంలోని 8వ వార్డు సభ్యుని అభ్యర్థులు ఉన్న అభ్యర్థులకు మద్దతుగా గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ, టీడీపీ నాయకులు తమ అభ్యర్థులతో కలసి ఇంటింటికి తిరిగి తమ గుర్తుపైనే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. వైసీపీ తరపున నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థి కోట వెంకటేష్‌తో పార్టీ మండల ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, మాజీ గ్రామ సర్పంచ్ కోట నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు పేరిచర్ల సతీష్‌రాజు, నాయకులు కోట స్వామీజీ, రామకృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. మరో అభ్యర్థి కోట దుర్గారావుకు మద్దతుగా టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు.

నేడు స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహావిష్కరణలు

తణుకు అర్బన్: తణుకుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహావిష్కరణల కార్యక్రమం బుధవారం తణుకు బ్యాంక్ కాలనీలోని స్వాతంత్ర్య సమరయోధుల ఉద్యానవనంలో నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ కేటీ సుధాకర్ తెలిపారు. 17 మంది సమరయోధుల విగ్రహావిష్కరణలతోపాటు వారి కుటుంబసభ్యులకు నిర్వహించే సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చేతులమీదుగా నిర్వహించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా బ్యాంక్ కాలనీ పార్కును మంత్రివర్యులు కారుమూరి ఆదేశాల మేరకు మునిసిపల్ నిబంధనలను అనుసరించి స్వాతంత్ర్యసమరయోధుల ఉద్యానవనంగా నామకరణం చేసినట్లు వివరించారు.

పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



ఉండిలో స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్

ఉండి: మండలంలో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి జిల్లా ఎస్పీ మంగళవారం స్థల పరిశీలన చేశారు. తహసీల్దార్ కార్యాలయం పక్కన గ్రామ పంచాయతీ కేటాయించిన స్థలంలో త్వరలోనే పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం చేపట్టబోతున్నట్లు సీఐ సత్యనారాయణ, ఎస్సై తెలిపారు.